www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 26 డిసెంబర్ 2024 | 5 | ఏలూరు

చలిగాలులతో జనం అవస్థలు

వృద్ధులు, పిల్లలు, రోగుల ఇబ్బందులు

ప్రజాశక్తి - ముదినేపల్లి

చలిగాలులతో జనం తీవ్ర అవస్థలు పడుతున్నారు. అల్పపీడన ప్రభావంతో వాతావరణంలో మార్పులు వచ్చి గత నాలుగు రోజులుగా చిరుజల్లులు పడుతూ వాతావరణం ముసురుగా ఉంటుంది. దీనికి తోడు చలిగాలులు బాగా పెరిగాయి. దీంతో జనం చలిగి వణికిపోతూ ఆల్లాడుతున్నారు. చలి విపరీతంగా ఉండటంతో జనం ఇళ్లకే పరిమితం అవుతున్నారు. అత్యవసర పని ఉంటే తప్ప ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. చలిగాలులతో వృద్ధులు, పిల్లలు, రోగులు వణికిపోతున్నారు. అసలు ఎండ రాకపోవడం, ఉదయం నుంచి రాత్రి వరకు చల్లదనంతో, చలిగాలులతో జనం విలవిలలాడుతున్నారు. ముసురుపోయి ఎండలు ఎప్పుడు వస్తాయోనని జనం ఎదురు చూస్తున్నారు.

'పెసా' గ్రామసభ ఎన్నికలు ఎప్పుడు..!

అడవి బిడ్డలంటే అధికారులకు అలుసా.. ఏజెన్సీ ప్రజలంటే చిన్నచూపా.. గిరిజన ప్రాంతాల్లో చట్టాల అమల్లో జిల్లా అధికారులకు చిత్తశుద్ధి లేదా' అంటే అవుననే సమాధానం వస్తోంది. ఏజెన్సీలో పెసా (పంచాయతీరాజ్ ఎక్స్‌టెన్షన్ షెడ్యూల్ ఏరియా) గ్రామసభల ఎన్నికల జరపకుండా జిల్లా, ఐటిడిఎ అధికారులు వ్యవరిహస్తున్న నిర్లక్ష్య వైఖరినే అందుకు ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పొచ్చు. ఎన్నికలు నిర్వహించాలంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసి ఆరు నెలలైనా జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం చూస్తే ఏజెన్సీ వాసుల హక్కులను ఏవిధంగా హరిస్తున్నారో అర్థంచేసుకోవచ్చు. పెసా గ్రామసభల ఎన్నికలను పక్కకు పెట్టి ప్రజలను తప్పదోవ పట్టించేందుకు అవగాహన సదస్సుల పేరుతో కాలక్షేపణ చేస్తున్నారంటూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఏలూరు జిల్లాలో పోలవరం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు ఏజెన్సీ ప్రాంతాలుగా ఉన్నాయి. ఈ ఐదు మండలాల్లో 152 రెవెన్యూ గ్రామాలు, 73 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. షెడ్యూల్ గ్రామ పంచాయతీలు 69 వరకూ ఉండగా, ప్రభుత్వం నోటిఫై చేసిన పెసా గ్రామసభలు 175 ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో మొత్తం 28,167 కుటుంబాలు ఉండగా 2011 జనాభా లెక్కల ప్రకారం దాదాపు రెండు లక్షల జనాభా ఉంది. ఏజెన్సీ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలతోపాటు, ఏ కార్యక్రమం చేయాలన్నా పెసా గ్రామసభల తీర్మానాలు తప్పనిసరి. జనాభా ప్రాతిపదికన ఈ గ్రామ సభలను గుర్తిస్తారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం 175 పెసా గ్రామ సభలను గుర్తించింది. పెసా గ్రామసభలకు ఐదేళ్లకోసారి ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. పంచాయతీ సర్పంచి అధ్యక్షుడుగా ఈ పెసా గ్రామసభకు ఉంటారు. ఉపాధ్యక్ష, కార్యదర్శి పదవులకు ఎన్నికలు జరుపుతారు. చేతులు ఎత్తడం ద్వారా ఈ ఎన్నిక ప్రక్రియ పూర్తిచేస్తారు. ఏజెన్సీలో అత్యంత ముఖ్యమైన పెసా గ్రామసభల ఎన్నికలు జరిపి పదేళ్లు పైనే అయ్యింది. పెసా గ్రామసభలు లేకపోవడంతో ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు



File No.SOW03-11025/4/2023-TCR TI SEC-COTW

GOVERNMENT OF ANDHRA PRADESH
TRIBAL WELFARE DEPARRMENT

MEMO. No.SOW03-11025/4/2023-TCR TI SEC-COTW, dt.01/07/2024

MEMO OF INSTRUCTIONS:

Sub:TWD-TRI-SPMU (LTR&PESA Act)- Elections to the posts of Vice President and Secretary of PESA Gram Sabhas in the Scheduled Area of Andhra Pradesh- Memo of Instructions Issued- Regarding.

Ref: 1. Memo No SOW03-11025/4/2023-TCR TI SEC-COTW Dt. 30th April 2023 of the Director of Tribal Welfare, Govt. of AP.
2. Panchayats (Extension to the Scheduled Areas) Act 1996.
3. Andhra Pradesh Panchayat Raj (Amendment) Act 1998
4. Andhra Pradesh PESA Rules 2011 vide GO Ms No 66, PR, Department Dated 24-03-2011.

*****

Kind attention is invited to the above subject and references cited.

It is to inform that, this office has informed that election process for PESA Gram Sabhas has been withheld until further orders while issuing a Memo in the reference cited since there is need to prepare instruction manual and orientation training to the ITDA officials for smooth conduct of the statutory elections to the posts of Vice President and Secretary of PESA Gram Sabhas.

In pursuant of the Memo cited, it is to inform that, the Parliament enacted the Panchayats (Extension to the Scheduled Areas) Act 1996 (PESA): The provisions of Part IX of the Constitution of India relating to Panchayats are extended subject to such exceptions and modifications to the Scheduled Areas by the Provisions of the Panchayats (Extension to the ...

Dated 24-03-2011 for implementation of the Act.

పెసా గ్రామసభల ఎన్నికలు జరపాలంటూ జులైలో జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్వులు కాపీ

తీవ్ర అన్యాయం జరుగుతోంది. నాయకులు, అధికారులు ఏజెన్సీ చట్టాలను తుంగలోతొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో పెసా గ్రామసభ ఎన్నికలు నిర్వహించాలని ఎప్పటి నుంచో గిరిజనులు కోరుతున్నారు. దీంతో ఈ ఏడాది జులై ఒకటో తేదీన ఏజెన్సీలోని షెడ్యూల్ ప్రాంతాల్లో పెసా గ్రామసభల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు జారీచేసి ఆరు నెలలు గడిచిపోతోంది. ఇప్పటివరకూ పెసా గ్రామసభల ఎన్నికలు అధికారులు జరపలేదు. పక్క జిల్లా రంపచోడవరంలో పెసా గ్రామసభల ఎన్నికలను అక్కడి అధికారులు పూర్తిచేసిన పరిస్థితి ఉంది. జిల్లా ఐటిడిఎ అధికారులు మాత్రం పెసా గ్రామసభల ఎన్నికల నిర్వహణపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న పరిస్థితి. అసలు ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదో ఏ ఒక్కరికీ అర్థంకావడం లేదు. ఏజెన్సీలోని ఎల్‌టిఆర్ భూములతోపాటు, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి నిర్వాసితుల సమస్యలు అనేకం ఉన్నాయి. రోడ్లు, తాగునీరు వంటి సమస్యలతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెసా గ్రామసభ ఉంటే కనీసం ఏడాదికి రెండు సార్లు సమావేశమై అక్కడి ప్రజల సమస్యలపై చర్చించి ప్రభుత్వానికి తెలిపే అవకాశం ఉంటుంది. పెసా గ్రామసభలు లేకపోవడంతో పదేళ్లుగా అటువంటి పరిస్థితి లేకుండా పోయింది. పెసా గ్రామసభలు ఎన్నికలు నిర్వహిస్తే తమ పప్పులు ఉడకవని అక్కడి అధికారులు భావిస్తున్నారా అన్న అనుమానాలు నెలకొన్నాయి. వెంటనే పెసా గ్రామసభల ఎన్నికలు నిర్వహించాలని ఏజెన్సీ ప్రజలతోపాటు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

ఏజెన్సీలో పెసా గ్రామసభ ఎన్నికలపై జిల్లా అధికారులు మొద్దు నిద్ర

గడిచిన జులైలోనే ఎన్నికల నిర్వహించాలంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

ఆరునెలలైనా పట్టించుకోని జిల్లా యంత్రాంగం, ఐటిడిఎ అధికారులు

రంపచోడవరం జిల్లాలో ఎన్నికలు పూర్తయినా ఇక్కడ ఉలుకు పలుకు కరువు

ఎన్నికలు పక్కకుపెట్టి పెసా గ్రామసభలపై అవగాహనా సదస్సులంటూ కాలక్షేపం

ప్రభుత్వం గుర్తించిన గ్రాసభలు 175 ఉండగా , పదేళ్ల పైనుంచి ఎన్నికల్లేవ్

వెంటనే పెసా గ్రామసభల ఎన్నికలు జరపాలంటూ ఏజెన్సీ వాసులు డిమాండ్

జనాలను ఏమార్చేందుకు అవగాహన సదస్సుల డ్రామా..

పెసా గ్రామసభలకు ఎన్నికలు నిర్వహించకుండా అవగాహనా సదస్సుల పేరిట అధికారులు కొత్త డ్రామాకు దిగారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామసభల ఎన్నికలు నిర్వహించి ఎన్నికైన వారికి అవగాహనా సదస్సులు నిర్వహించడం సబబు. అలాకాకుండా అవగాహనా సదస్సులు ఎందుకోసం నిర్వహిస్తున్నారో అర్థంకాని పరిస్థితి నెలకొంది. పెసా గ్రామసభ ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా అవగాహనా సదస్సుల పేరిట కాలక్షేపం చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. ఇప్పటికైనా జిల్లా, ఐటిడిఎ అధికారులు గిరిజనులకు అండగా నిలబడాలని, వెంటనే పెసా గ్రామసభ ఎన్నికలు నిర్వహించాలని ఏజెన్సీ వాసులు కోరుతున్నారు.

నేడు, రేపు నరసాపురంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు

ప్రజాశక్తి - నరసాపురం

సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు ఈ నెల 26, 27 తేదీల్లో నరసాపురంలోని అల్లూరి సత్యనారాయణ రాజు సాంస్కృతిక కేంద్రంలో జరగనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు తెలిపారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశాలకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, ఎంఎ బేబీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరవుతారని తెలిపారు. రాష్ట్ర కమిటీ సమావేశాలు నరసాపురంలో మొదటిసారిగా జరుగుతున్నాయని ప్రజలు ఆదరించాలని వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రజా అవసరాలను సమావేశంలో చర్చిస్తారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా అవసరాల సాధనకు ఉద్యమ కార్యాచరణ ఈ సమావేశంలో రూపొందిస్తారని తెలిపారు. ఈ నెల 26వ తేదీ గురువారం సాయంత్రం నాలుగు గంటలకు స్వాతంత్ర సమరయోధులు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదర్శ నేత ఉద్దరాజు రామం పుస్తక ఆవిష్కరణ సభ జరుగుతుందని చెప్పారు. లౌకిక ప్రజాతంత్ర అభ్యుదయ వాదులు, కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, సాను భూతిపరులు హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.

డెడ్‌బాడీ డోర్ డెలివరీ కేసులో..

శ్రీధర్‌వర్మకు సహకరించిందెవరు..?

భీమవరం ప్రాంతంలో రహస్యంగా సాగుతున్న పోలీసుల విచారణ

తులసి సోదరి రేవతి పాత్రపైనా అనుమానాలు!

ప్రజాశక్తి - ఉండి

డెడ్‌బాడీ డోర్ డెలివరీ కేసు విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగుచూస్తున్నట్లు సమాచారం. ప్రధాన అనుమానితుడు తిరుమాని శ్రీధర్ వర్మకు ఈ ప్రక్రియలో సహకరించిందెవరు అనే దిశగా పోలీసులు లోతుగా విచారిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో శ్రీధర్ వర్మ మూడో భార్యతోపాటు రెండో భార్య, డెడ్‌బాడీ వచ్చిన సాగి తులసి సోదరి రేవతి పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాళ్ల మండలం గాంధీనగరంలో బర్రె పర్లయ్యను హత్య చేసిన తీరు అక్కడ నుంచి పర్లయ్య మృతదేహాన్ని ఎక్కడికి తరలించారో, సాగిపాడు వద్ద ఆటో డ్రైవర్‌కు చెక్క పెట్టె పార్శిల్ ఇచ్చిన మహిళ ఎవరు, పార్శిల్ యండగండిలోని గాదిరాజు రంగరాజు ఇంటికి చేరాక ఎవరు తెరిచారు, ఆ సందర్భంగా రంగరాజు, రేవతి, తులసితో శ్రీధర్ వర్మకు జరిగిన సంభాషణ ఏంటి, పోలీసుల రంగప్రవేశంతో ఎందుకు పరారయ్యారు, పోలీసులు వచ్చిన సమాచారం శ్రీధర్ వర్మకు ఎవరు అందించారు, అక్కడ నుంచి పరారయ్యాక ఎక్కడికి వెళ్లారు అనే అంశాలపై పోలీసులు ప్రధానంగా దృష్టి సారించి విచారణ సాగిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే శ్రీధర్ వర్మ జీవన శైలి, మూడు పెళ్లిళ్లు, నేర చరిత్రపై పోలీసులు పూర్తి స్థాయి సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. డెడ్‌బాడీ డోర్ డెలివరీ కేసులో సాగి తులసి సోదరి రేవతి పాత్రపైనా అనుమానాలు బలపడుతున్నాయి. ప్రధానంగా డెడ్‌బాడీ ఇంటికి చేరాక దాన్ని తెరిచి చూసినప్పటి నుంచి ఆ బాడీని మాయం చేయడానికి రూ.70 లక్షలు ఇవ్వడం లేదా ఆస్తి పత్రాలకు సంబంధించి సంతకాలు చేయాలని తులసిపై ఒత్తిడి చేసిన వారిలో శ్రీధర్‌వర్మకు రేవతి సహకరించినట్లు తెలుస్తోంది. రేవతి శ్రీధర్ వర్మను వివాహం చేసుకోవడం అనంతరం తండ్రి రంగరాజు కొంత ఆస్తిని తులసి, రేవతిలకు పంచారు. మిగిలిన ఆస్తి తనకే ఇవ్వాలని రేవతి, శ్రీధర్‌వర్మ దంపతులు రంగరాజుపై ఒత్తిడి తేగా ఆయన నిరాకరించి చెరి సమానంగానే పంచుతానని స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో శ్రీధర్‌వర్మ డెడ్‌బాడీ డోర్‌డెలివరీ ప్లాన్ సిద్ధం చేసి తద్వారా తులసిని, రంగరాజును బెదిరించి ఆస్తి మొత్తం రేవతి, శ్రీధర్‌వర్మ పేరుమీద రాయించుకునేందు పన్నాగం పన్నినట్లు తెలిసింది. అయితే శ్రీధర్ వర్మ తీరుపై అనుమానం వచ్చిన తులసి బంధువులు, మిత్రులకు సమాచారం ఇవ్వడం, వారి ఇచ్చిన సమాచారంతో పోలీసులు రంగప్రవేశం చేయడం చకచకా జరిగిపోయాయి. పోలీసులు ఇంటికి చేరేటప్పటికి శ్రీధర్‌వర్మ అక్కడ లేరు. పోలీసులు వచ్చిన విషయాన్ని రేవతి సమాచారం అందించడంతో శ్రీధర్ వర్మ పరారైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆటో డ్రైవర్‌కు డెడ్‌బాడీ పార్శిల్ అందించింది రేవతినా, మూడో భార్య లేక మరెవరైనానా అనేదిశగా పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నట్లు తెలిసింది. మరో రెండు రోజుల్లో ఈ కేసు చిక్కుముడి పూర్తిగా వీడే అవకాసం ఉంది.

క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

క్రిస్మస్ వేడుకల్లో మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి - చాట్రాయి

క్రైస్తవుల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం చాట్రాయి మండలంలో పలు క్రైస్తవ ప్రార్థనా మందిరాల్లో పాల్గొని క్రైస్తవ సోదరులకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని చిత్తపూరు, తుమ్మగూడెం, చాట్రాయి గ్రామాల్లో ఆర్‌సిఎం, ప్రార్థనా మందిరాల్లో గ్రామ పెద్దలు, చర్చి ఫాదర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి క్రైస్తవ సోదరులకు మంత్రి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రేమ, శాంతి సామరస్యానికి క్రైస్తవులు ప్రతీకలన్నారు. క్రైస్తవుల సంక్షేమానికి, భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మునుపెన్నడూ



కేక్‌కట్ చేస్తున్న మంత్రి కొలుసు పార్థసారథి

లేనివిధంగా క్రిస్మస్ సోదరుల అభివృద్ధి, సంక్షేమానికి రూ.150 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం జెరుసలేం యాత్రకు, విదేశీ విద్యనభ్యసించడానికి మరిన్ని నిధులు కేటాయించిందని తెలిపారు. వాటిని క్రిస్టియన్ సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెడు మార్గంలో నడిస్తే అన్నీ కష్టాలే ఎదురవుతాయని, అందుకే ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో నడవాలన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషాలతో జీవించాలన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చర్చి ఫాదర్లు, సిస్టర్స్, చర్చి పెద్దలు కుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవహేళన చేస్తూ మాట్లాడిన హోం మంత్రి అమిత్‌షాను తక్షణం బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని పల్లెర్లమూడి గ్రామంలో బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రాజు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో అవమానపర్చేలా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్‌షాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవహేళన చేస్తూ మాట్లాడడాన్ని ప్రతి ఒక్కరూ

ధర్నా చేస్తున్న నేతలు

ఖండించాలన్నారు. అమిత్‌షా దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పి.బోసు, ప్రజా సంఘాల నాయకులు సామ్యూల్, సురేష్, సుబ్బారావు, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలో పంచాయతీ రహదారి

పట్టించుకోని అధికారులు

ప్రజలు గగ్గోలు

ప్రజాశక్తి - మండవల్లి

మండవల్లిలో ఆక్రమణలకు అంతుపంతు లేకుండా పోయింది. నిన్న మొన్నటి వరకు పంచాయతీ స్థలాలు గ్రామ కంటాలు పోరంబోకు ఆక్రమణలకు గురికాగా తాజాగా అంతర్గత రహదారులు సైతం ఆక్రమణలకు గురైపోతున్నాయి. అంతర్గత రహదారులను ఆక్రమించేసి నిర్మాణాలు చేపడుతున్న పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం చర్చనీయాంశమైంది. పంచాయతీ ఆస్తులు, స్థలాలు ఆక్రమణకు గురికాకుండా కాపాడాల్సిన అధికారులు మౌనం వహించడంతో కార్యదర్శి తీరుపై ప్రజల్లో సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... మండవల్లి కాపుల రామాలయం నుంచి పల్లపు బజారు వరకు అనాది నుంచి రహదారి ఉంది. ఆ రహదారి పైనే గ్రామస్తులు రాకపోకలు సాగిస్తుంటారు. మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి చట్టం ద్వారా రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభించారు. ఇది గమనించిన ఆక్రమణదారుడు రహదారిని మూసివేస్తూ ఆక్రమించి రోడ్డు మధ్యలో పిల్లర్ ఏర్పాటు చేసి కట్టడాన్ని ప్రారంభించాడు. దీంతో రహదారి కనుమరుగైపోయే పరిస్థితి నెలకొందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ఈ విషయంపై గ్రామస్తులు కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. దీంతో గ్రామస్తులు ప్రజా పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయగా రహదారి ఆక్రమణకు గురైందని సర్వే నిర్వహించి సర్వేయర్ ఇచ్చిన రిపోర్టుతో చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కార్యదర్శి లిఖితపూర్వకంగా తెలిపారు. అయినప్పటికీ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడంపై ఆయన తీరుపై ప్రజలు అనేక ఆరోపణలు చేస్తున్నారు. కాసులకు ఆశపడి రహదారులను ఆక్రమించేలా ఆక్రమణదారులకు సహకరించడం సరికాదని గ్రామస్తులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోగా రహదారులు ఆక్రమణలకు గురవుతున్నా పట్టించుకోకపోతే కార్యదర్శిగా ఇంకేం చేస్తారంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. రాకపోకలను మూసివేసేలా కట్టడాలు నిర్మిస్తుంటే మీరేం

పంచాయతీ రహదారిపై కట్టడాలు

చేస్తున్నారంటూ నిలదీస్తున్నారు. పూర్తిస్థాయిలో పరిశీలించి రహదారి ఆక్రమణను అడ్డుకోకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరిస్తున్నారు. దీనిపై ఇన్‌ఛార్జి కార్యదర్శి సాయి ప్రదీప్‌ను వివరణ కోరగా రహదారిని ఆక్రమించి పిల్లర్ నిర్మించిన మాట వాస్తవమేనన్నారు. తహశీల్దార్ ఇచ్చిన నివేదికలో స్పష్టత లేదని, పరిశీలించి రూల్ ప్రకారమే నోటీసులు జారీ చేస్తారని తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పేదల సంక్షేమానికి, ఆరోగ్య భద్రతకు టిడిపి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. నూజివీడు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన సిఎం సహాయ నిధి చెక్కును బాధితులకు అందించారు. ఆగిరపల్లి మండలం పిన్నమరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొవ్వలి వసంతరావు గత వారం ప్రమాదానికి గురై విజయవాడలోని ఒక ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన చికిత్స కోసం రాష్ట్ర మంత్రిని కోరగా వెంటనే స్పందించిన మంత్రి 24 గంటల్లో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి బాధితులకు సుమారు రూ.నాలుగు లక్షల విలువైన చెక్కును అందించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ బడుగు బలహీన తరగతులవారికి, పేదలకు పూర్తి ఆరోగ్య భద్రత తమ ప్రభుత్వానిదేనన్నారను. పేద, మధ్య తరగతి ప్రజలందరూ ప్రభుత్వం అందించే మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో అనేక ఆధునిక పరికరాలు, సదుపాయాలు ఉన్నాయని, వాటిని ప్రతి పేదవాడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొన్ని రోగాలకు ఆరోగ్య శ్రీ ఉన్నప్పటికీ తెలియక ఆరోగ్య శ్రీ లేని ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవడంతో ఆర్థికంగా నష్టపోతున్న ప్రతిఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందించి అన్ని విధాలుగా ఆదుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని



సిఎం సహాయ నిధి చెక్కులు అందిస్తున్న మంత్రి పార్థసారథి

మంత్రి అన్నారు. గత నాలుగు నెలల క్రితం వైద్యం చేయించుకున్న ప్రతిఒక్కరూ సిఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చన్నారు. పేదలు డబ్బుల్లేక వైద్యానికి దూరం అవ్వకూడదని, అన్ని రకాల రోగాలను ఆరోగ్యశ్రీలో ప్రభుత్వం పొందుపరిచామని, దాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి తుంగలో తొక్కిందని, సిఎం సహాయ నిధి నుంచి ఒక్క చెక్కును కూడా పేద ప్రజలకు అందించలేదన్నారు. పేదలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్న ప్రభుత్వం తమదన్నారు. 24 గంటల్లో ఆర్థిక సహాయం అందించిన మంత్రికి బాధిత కుటుంబాలవారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు సిఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కళామతల్లి ముద్దుబిడ్డ వీరబ్రహ్మాచారి

వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి - టి.నరసాపురం

కళే ఆయుధంగా, కళే జీవితంగా దశాబ్దాల పాటు బుర్రకథ కళాకారుడిగా, కళామతల్లి ముద్దుబిడ్డగా తన యావత్ జీవితాన్ని బుర్రకథ కళా రంగానికి అంకితం చేసిన తిప్పర్తి వీర బ్రహ్మాచారి వంటి కళాకారుల ఆశయాలను కొనసాగించడమే కళాకారులకు నిజమైన నివాళులని ఎపి ప్రజానాట్యమండలి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షుడు, సీనియర్ బుర్రకథ కళాకారుడు సబ్బి కనకారావు అన్నారు. మండలంలోని బొర్రంపాలెంలో బుర్రకథ కళాకారుడు తిప్పర్తి వీర బ్రహ్మాచారి వర్ధంతి సందర్భంగా ప్రముఖ బుర్రకథ కళాకారుడు వీరమల్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో ఎపి ప్రజానాట్యమండలి ఏలూరు



వీరబ్రహ్మాచారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వక్తలు

జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ టివిఎస్.రాజు మాట్లాడారు. సీనియర్ బుర్రకథ కళాకారుడు మామిళ్లపల్లి సుబ్బారావు శిష్యులుగా సరస్వతీ బుర్రకథ కళాకారుడుగా, రాజకీయ వ్యాఖ్యాతగా తిప్పర్తి వీర బ్రహ్మాచారి హాస్యమంతగా ఎన్నో దశాబ్దాలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ వివిధ ఉత్సవాల్లోనూ ప్రభుత్వం నిర్వహించే సభల్లో, సమావేశాల్లోనూ బుర్రకథలు చెప్పి హాస్యపు జల్లులు కురిపించి ప్రజల ఆశీస్సులు పొందారన్నారు. బ్రహ్మాచారితో తాను కూడా ఐసిడిఎస్ వారు నిర్వహించిన ఆరోగ్య సూత్రాలు, పోషక ఆహార విలువలు, కుటుంబ నియంత్రణ తదితర అంశాలపై జరిగిన ప్రచార జాతాల్లో పాల్గొన్నానని గుర్తు చేశారు. కంజరికథ కళాకారులు చిలుకూరి సుబ్బయ్య చారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బుర్రకథ కళాకారులు షేక్ శుభాన్ బాబు, ఫ్రాన్సిస్ బ్రహ్మాచారి కుటుంబీకులు, అభిమానులు పలువురు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

మండలంలోని మారంపల్లి గ్రామపంచాయతీలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ రూ.1.20 కోట్లతో సీసీ రహదారుల నిర్మాణ పనులు బుధవారం ప్రారంభించారు. మారంపల్లి గ్రామ పంచాయతీకి ప్రత్యేక నిధులు కేటాయించిన గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకట రాజుకు, పార్టీ మండలాధ్యక్షులు లంకా సత్యనారాయణకు గ్రామ పంచాయతీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాకలపాటి గాంధీ, మాజీ జెడ్‌పిటిసి సభ్యులు దేవరపల్లి వీరస్వామిచౌదరి, మాజీ ఎంపిపి, మాజీ జెడ్‌పిటిసి సభ్యులు యేపూరి దాలయ్య, గ్రామ సర్పంచి పాతూరి విజయరాధ, గాంధీ, గ్రామ కమిటీ అధ్యక్షులు నాదెళ్ల సురేంద్రనాథ్ చౌదరి, నాదెండ్ల వేణు, మండల ఎంపిడిఒ ప్రకాష్, పంచాయతీ రాజ్ డిఇ సీతయ్య, ఎస్ఐ సుధీర్, మండలంలోని వివిధ గ్రామాల టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


ఎంఎల్ఎలో సత్యనారాయణ, తదితరులు

ఏలూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా రాజకృష్ణ

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా ఆర్.రాజకృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇప్పటివరకు తణుకు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా పనిచేశారు. ఏలూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా బుధవారం భాధ్యతలు స్వీకరించారు. ఆయనను అనంతరం కళాశాల అధ్యాపకులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా రాజకృష్ణ మాట్లాడుతూ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ సిబ్బందితో కలిసి ఉన్నతాధికారుల సలహాలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ విశ్వానాధ, స్టాఫ్ మురళీకృష్ణ, ఒఎ శ్రీనివాస్, జనార్ధన్‌రావు, మలికార్జునరావు, చంద్రావతి, భారతి, అధ్యాపకులు, అధ్యాపకురాళ్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

ఆర్గనైజింగ్ గ్యాంబ్లింగ్ నిర్వహిస్తే చర్యలు

ఏలూరు డిఎస్‌పి శ్రావణ్‌కుమార్

పేకాట ఆడుతున్న 32 మంది అరెస్టు

రూ.8.10 లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఆర్గనైజింగ్ గ్యాంబ్లింగ్ నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏలూరు డిఎస్‌పి శ్రావణ్‌కుమార్ హెచ్చరించారు. పేకాట శిబిరంపై దాడి చేసిన పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 32 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.8.10 లక్షల నగదు, 25 సెల్‌ఫోన్లను, ఒక ద్విచక్ర వాహనాన్ని, 15 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు నగరంలోని ఏలూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి వివరాలు వెల్లడించారు. ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఎంఆర్ నగర్ ప్రాంతంలో పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నారని ఏలూరు రూరల్ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు దాడి చేశారు. ఈ దాడిలో ఎస్ఎంఆర్ నగర్‌లో నివాసం ఉంటున్న పాటూరి త్రినాథ్ అనే వ్యక్తికి చెందిన పాటూరి నిలయానికి అనుసంధానంగా ఉన్న రేకులషెడ్డులో పెద్దమొత్తంలో పేకాట ఆడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. దాడి చేసిన సమయంలో మొత్తం 32 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.8.10 లక్షలు, 25 సెల్‌ఫోన్లను, ఒక బైక్, 15 పేక ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ వేర్వేరు ప్రాంతాలకు చెందిన కొందరు వ్యక్తులు ఈ పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఏలూరు నగరానికి చెందిన వెంకటేష్ ఈ పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నాడని గుర్తించామని, ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడని తెలిపారు. అతనిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసు శాఖ రంగం సిద్ధం చేస్తుందన్నారు. అతనితోపాటుగా ఏలూరు నగరంలోని కొత్తపేట గ్రామానికి చెందిన పెద్ద శ్రీనుకు దెందులూరు మండలం అదే గ్రామానికి చెందిన నందమూరి వెంకటరత్నం కూడా ఈ పేకాట శిబిరం సంయుక్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆర్గనైజ్‌డ్ గ్యాంబ్లింగ్ నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సమాచారం సేకరించి పెద్దమొత్తంలో పేకాటరాయుళ్లను, నగదును స్వాధీనం చేసుకున్న సిబ్బందిని ఆయన అభినందించారు.

కోడిపందేల స్థావరంపై దాడి

ఇద్దరు అరెస్టు, నగదు స్వాధీనం

ప్రజాశక్తి - మండవల్లి

గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న కోడిపందేలపై దాడి చేసి ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రామచంద్రరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మండవల్లి శ్మశానవాటికలో కోడిపందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో కోడిపందేలు ఆడుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1,050 నగదు, కోడిని, ఒక కోడి కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చెప్పారు. వారిని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. కోడిపందేలు, పేకాట నిర్వహించడం చట్టరీత్యా నేరమని, ఆడిన, నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్టు వేసేందుకు ప్రజలు పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ఆయన కోరారు.

మహిళ అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని పాములవారిగూడెంలో ఓ మహిళ అదృశ్యమైనట్లు ఆమె కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.నవీన్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన ఓ మహిళ కుటుంబ కలహాల కారణంగా భార్య భర్తల మధ్య గొడవల నేపథ్యంలో మూడు రోజుల క్రితం ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. దీంతో ఆమె కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పరిస్థితి విషమించి యువకుడు మృతి

ప్రజాశక్తి - ముదినేపల్లి

పురుగుల మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందిన సంఘటన మండలంలోని చినపాలపర్రులో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చినపాలపర్రు గ్రామానికి చెందిన పూసల అజయ్‌బాబు(19) అనే యువకుడు ఓ యువతిని ప్రేమించాడు. ఆ యువతి తన ప్రేమను తిరస్కరించిదని పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. అజయ్ బాబు ప్రేమను యువతి తిరస్కరించడంతో ఈ నెల 22వ తేదీ పురుగుల మందు తాగాడు. ఈ విషయాన్ని తన స్నేహితుడికి తెలపడంతో అజయ్‌బాబును గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన చికిత్స కోసం అక్కడ నుంచి విజయవాడ తరలించారు. అప్పటినుంచి అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందాడు. మృతుని తండ్రి వెంకట సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాటుసారా స్థావరంపై దాడి

ప్రజాశక్తి -ముసునూరు

మండలంలోని గుల్లపూడి గ్రామంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు దాడి చేశారు. ఈ దాడిలో నాటుసారును స్వాధీనం చేసుకుని, బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. వివరాల ప్రకారం... గుల్లపూడి గ్రామంలో నాటుసారా స్థావరంపై ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో పది లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని, సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. బోట్ల ఫకీరయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎ.మస్తానయ్య తెలిపారు. ఈ దాడుల్లో ఏలూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వైవిఎన్ఎస్.ఫణికుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కెఎండి.ఆరిఫ్, నూజివీడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వై.ఈశ్వరరావు, ఎం.ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

వసతిగృహాలపై కొరవడిన నిఘా..!

చైల్డ్ ప్రొటెక్షన్ అధికారుల తీరుపై ప్రజల విమర్శలు

ఉన్నతాధికారులు స్పందించాలని వేడుకోలు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

జిల్లా వ్యాప్తంగా వసతి గృహాలపై నిఘా కొరవడింది. నిఘా పెట్టాల్సిన అధికారులే మామూళ్లను తీసుకుంటూ కాలం గడుపుతూ బాలికల జీవితాలను గాలికొదిలేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏలూరు జిల్లా స్త్రీ శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఒకరు పని చేస్తూ ఉంటారు. వీరితో పాటు మరో ఎనిమిది మంది సిబ్బంది వీరికి సహాయ సహకారాలు అందిస్తారు. జిల్లావ్యాప్తంగా ఉన్న వసతి గృహాలను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదికను అందించడం వీరి విధులు. వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థుల స్థితిగతులను తెలుసుకుని మెరుగుపరుచుకునేందుకు సలహాలు, సూచనలు కూడా అందించడం వీరి బాధ్యత. కాని జిల్లా కేంద్రంలో కలెక్టర్, ఎస్‌పి, స్త్రీ శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వంటి జిల్లా అధికారులు ఉన్న నగరంలో కనీసం తనిఖీలు నిర్వహించడం లేదని, వీరి వైఫల్యం తేటతెల్లమవుతుందని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా నగరంలో బాలికల వసతి గృహాల్లో ఒక్కొక్కటిగా జరుగుతున్న ఘటనలు వీటికి బలాన్ని చేకూరుస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి బాలికల బంగారు భవితవ్యాన్ని తీర్చిదిద్దేందుకు వారి వంతు కృషి చేయాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

ఇటీవల ఏలూరు నగరంలోని అమీనాపేట ప్రాంతంలో సత్యానంద నిలయం ఆధ్వర్యంలో నడిచే వసతి గృహంలో నిర్వాహకురాలి భర్త పలువురు విద్యార్థులపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయం బాలికలే బయటకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసే వరకూ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు తెలియదంటే వీరి పనితీరు ఇక్కడే తేటతెల్లమవుతుంది. పోలీసులకు విద్యార్థులు ఫిర్యాదు చేసిన వెంటనే అధికారులు ఆ ప్రాంతానికి చేరుకుని మీడియా ముఖంగా ఇంటర్వ్యూలు ఇవ్వడం మొదలుపెట్టారు.

కొన్ని రోజుల క్రితం నగరంలోని దైవ సేవకులుగా మారే మహిళలు నిర్వాసితులుగా ఉండే వసతి గృహంలో ఇంటర్ సెకండియర్ చదివే విద్యార్థిని గర్భవతి అయింది. ప్రసవం కూడా జరిగిపోయింది. ఈ విషయం కూడా పోలీసుల ద్వారానే చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు తెలిసిందంటే వారి పనితీరు ఏ రీతిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎప్పటికప్పుడు వసతి గృహాలపై వీరు నిఘా ఏర్పాటు చేస్తే బాలికల సమస్యలు తెలుస్తాయి. తొమ్మిది నెలల ముందు గర్భం దాల్చిన ఓ బాలిక తొమ్మిది నెలల తర్వాత ప్రసవించిందంటే ఈ కాలంలో కనీసం ఒక్క పర్యాయం కూడా అధికారులు ఆ వసతి గృహానికి వెళ్లిన దాఖలాలు లేవని స్పష్టంగా తెలుస్తుంది. అయితే. ప్రభుత్వం ఇచ్చే జీతభత్యాలను పొందుతూ బాలికల భవితవ్యాన్ని గాలికి వదిలేస్తున్న ఇటువంటి అధికారులపై కఠిన చర్యలు చేపట్టాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జీలుగుమిల్లిలో...

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలో క్రిస్మస్ వేడుకలు బుధవారం అంబరాన్నంటాయి. అన్ని గ్రామాల్లో క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మంగళవారం రాత్రి నుంచి కొన్ని ప్రార్థన మందిరాల్లో క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి రాత్రి వరకు క్రిస్మస్ ఆరాధనలు జరిగాయి. క్రైస్తవులు చిన్నలు, పెద్దలు, యువత, మహిళలు నూతన వస్త్రాలు ధరించి పెద్ద ఎత్తున ప్రార్థన మందిరాలకు వచ్చి క్రిస్మస్ ఆరాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల క్రీస్తు జననం నాటికలు ప్రదర్శించారు. క్రిస్మస్ సందర్భంగా పలు గ్రామాల్లో అన్న సమారాధనలు నిర్వహించారు. పాస్టర్లు క్రీస్తు జననం గురించి విశ్వాసులకు వివరించారు. ముదినేపల్లిలోని ఎల్ఇఎఫ్, క్రీస్తు సంఘం, ఆర్‌సిఎం బెత్లెస్తా, పెనుయేలు, సిబిసిఎన్‌సి తదితర చర్చిల్లో క్రిస్మస్ ఆరాధనలు ఘనంగా నిర్వహించారు.

కొయ్యలగూడెం : కొయ్యలగూడెంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ సంఘాలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా పేదల కోసం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రార్థనా మందిరాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

ముసునూరు : ప్రేమ, సేవ, కరుణ, త్యాగం, క్షమాగుణం, శాంతి మార్గం వంటి అత్యుత్తమ జీవన మార్గాలను చూపిన ఏసుక్రీస్తు పుట్టినరోజు వేడుకలు క్రిస్మస్ పండుగ రూపంలో జరుపుకోవడం చాలా ఆనందదాయకమని ఫాదర్ తంబి అన్నారు. మండలంలోని 16 గ్రామాల్లో తెల్లవారుజామున మూడు గంటల నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పలు గ్రామాల్లో చర్చిల వద్ద అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

ఆగిరిపల్లి : క్రిస్మస్ పండుగ వేడుకలను మండల కేంద్రమైన ఆగిరిపల్లితో సహా పలు గ్రామాల్లో ఉన్న చర్చిల్లో ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కనసానపల్లి సిఎస్ఐ పౌల్ పరిశుద్ధ చర్చిలో పాస్టర్ ఐజాక్ జాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,కేక్ కట్ చేశారు.

జీలుగుమిల్లి : మండలవ్యాప్తంగా క్రిస్మస్ సందర్భంగా క్రీస్తు పుట్టినరోజు వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. గ్రేస్ మందిర్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో స్థానిక ఎంఎల్ఎ చిర్రి బాలరాజు కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. మండలంలోని దర్భగూడెం, లక్ష్మీపురం గ్రామాల్లోని ఆర్‌సిఎం ప్రార్థన మందిరాల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కనకపురం గ్రామంలో నూతన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపిటిసి నాలి శ్రీను పాల్గొన్నారు.

కుక్కునూరు : మండల కేంద్రంలో లూథరన్ చర్చిలో పాటలతో, చిన్నారుల డ్యాన్సులతో దేవుని వాక్యంతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. స్థానిక సిఐ రమేష్‌బాబు, ఎస్ఐ రామకృష్ణ, గౌరవ అతిథులుగా విచ్చేసి పాస్టర్ గ్లోరీ విక్టోరియా ఆధ్వర్యంలో చిన్నారులతో కలిసి సిఐ, ఎస్ఐలు కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పౌల్‌రాజు, పోతురాజు, మోషేయ్య, గరటం హరీష్, మైపా శ్రీనివాస్, పొడపాటి సుబ్బారావు, పొడపాటి శ్రీను, క్రైస్తవ సోదరీ సోదరీమణులు, పోలీస్ సిబ్బంది, విశ్వాసులు పాల్గొన్నారు.

కలిదిండి : మండలంలోని కొండంగి, కొండూరు, గొల్లగూడెం, బరీంకలగరువు, మట్టగుంట, యడవల్లి, తాడినాడ, కోరుకొల్లు, భాస్కరరావుపేట, మద్దవానిగూడెం, సానారుద్రవరం, మిలటరీపేట, కలిదిండి ఆర్‌సిఎం చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్‌సిఎం చర్చి రెవరెండ్ ఫాదర్ బి.హొహానం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

టి.నరసాపురం : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలో బుధవారం ప్రార్థన మందిరాల్లో క్రైస్తవ విస్వాసులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా మండలంలోని బొర్రంపాలెం, మక్కినవారిగూడెం, మర్రిగూడెం, టి.నరసాపురం, పుత్రేపు, ప్రకాష్‌నగర్, రుద్రకోటరాజుగూడెం, గండిగూడెం,

పెదవేగిలో...

బంధంచర్ల, బండివారిగూడెం తదితర గ్రామాల్లో పాస్టర్లు, క్రైస్తవ విశ్వాసులు కలిసి క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. గ్రామాల్లో సువార్త ప్రకటించి కేకులు, సంఘాల్లో స్వీట్లు పంచి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధులు, వితంతువులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో పాస్టర్లు వాక్యం బోధించారు. ప్రతిఒక్కరూ తోటి వారి పట్ల ప్రేమ కలిగి ఉండాలని సేవాభావం ఉండాలని బోధించారు. ఆయా కార్యక్రమాల్లో పాస్టర్లు జి.జ్ఞాన్‌రాజు, కె.నిరీక్షణరావు, సిహెచ్.హొషేయ, వై.పాల్ చిన్నారావు, సిహెచ్.రమేష్, టి.ప్రసన్నకుమార్, ప్రసన్న రాజు పాల్గొన్నారు.

మండవల్లి : యేసు పుట్టుకతోనే మానవాళికి రక్షణ లభించినదని సాల్వేషన్ ఆర్మీ పాస్టర్ జాన్ శాస్త్రి తెలిపారు. క్రిస్మస్ వేడుకను క్రైస్తవ సహూదరులు నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున క్రీస్తు పుట్టుకను చాటుతూ పాటలు పాడుతూ ఉత్సాహంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రార్థనా మందిరాలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు క్రీస్తు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ ప్రేమ, శాంతి, కలిగి ఉండాలన్నారు. తోటి వారి పట్ల సహృదయంతో మెలగాలని ఆయన సూచించారు. అనంతరం కేక్ చేశారు.

ఏలూరు సిటీ : ఏలూరు సెయింట్ థెరిసా స్కూల్ ప్రాంగణంలోని చర్చిలో ఏలూరు పీఠాధిపతులు, విశాఖ అగ్రపీఠం పాలనాధికారి మోస్ట్ రెవరెండ్ డాక్టర్ జయరావు పొలిమేర ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి, ఆర్‌టిసి విజయవాడ జోన్-2 ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు పాల్గొన్నారు. తొలుత బిషప్ జయరావుకు మొక్కను అందించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ సబ్‌స్టీన్, ఫాదర్ ఎస్.స్టీఫెన్, కో - ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, పెద్ద ఎత్తున విశ్వాసులు పాల్గొన్నారు.

చింతలపూడి : సాటి మానవాళికి సహాయపడటమే క్రీస్తు సందేశమని, అందరకీ అన్ని విధాలా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ అన్నారు. మండలంలోని లయన్స్ క్లబ్ వద్ద ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ కూటమి నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. సమాజంలోని సాటి మనిషికి సహాయపడుతూ జీవించడమే క్రీస్తు సూచించిన సన్మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూజివీడు టౌన్ : ఏసుక్రీస్తు ప్రతిమ ఊరేగింపు నూజివీడులో ఘనంగా నిర్వహించారు. సువార్త క్రైస్తవ సంఘం, త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి నూజివీడు కమిటీ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వందలమంది నూజివీడు కొన్నంగుంట రోడ్డు రోటరీ ఆడిటోరియం వద్ద ఏసు ప్రభువును దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ కాపా శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నక్క నాగేశ్వరరావు, పాస్టర్ డాన్ బాస్కో పాల్గొన్నారు.

పెదవేగి : మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ అన్నారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులతో కలిసి ఎంఎల్ఎ చింతమనేని కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ సమాజంలోని సాటి మనిషికి సహాయపడుతూ జీవించడమే క్రీస్తు సూచించిన సన్మార్గమని తెలిపారు. మైనార్టీల అభివృద్ధి, ఆర్థిక పురోగతికి సహకరించేలా వారికి సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు స్వయం ఉపాధి కోసం రుణాలను అందించడం పట్ల కూడా కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. క్రిస్మస్ పండుగను అందరూ ఘనంగా జరుపుకోవాలని, ప్రతి కుటుంబం సంతోషాలతో జీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఏలూరు రూరల్ మండలాధ్యక్షులు నంబూరి నాగరాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జి నేతల రవి, సహ పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చింతలపూడిలో...

పోలవరం : మానవాళికి మంచిని పంచి మానవత్వాన్ని చూపిన మహనీయుడు యేసుక్రీస్తు అని పాస్టర్ ఐనోవాహు అన్నారు. మండలంలో పలు గ్రామాలైన పోలవరం, పట్టిసీమ, గూటాల, కొత్తపట్టిసీమ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కొత్తపట్టిసీమ గ్రామంలో పాస్టర్ నోవాహు ప్రత్యేక ప్రార్థన చేశారు. సండే స్కూల్ పిల్లల ఆటపాటలతో క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో సిఆర్‌డి ఇమ్మానియేలు, ఆల్టర్నేట్ డెలిగేట్ జి.అబ్రహం, స్త్రీల సమాజం, సండే స్కూల్ పిల్లలు, సంఘస్తులు పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నార్తులకు అండగా అన్నాక్యాంటీన్లు

ప్రజాశక్తి - ఏలూరు

పేదల ఆకలి తీర్చేందుకు అన్నాక్యాంటీన్లు మళ్లీ తెరుచుకుని అన్నార్తులకు అండగా ఉండడంపై సర్వత్ర హర్షం వ్యక్తమవుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం పున:ప్రారంభించిన అన్న క్యాంటీన్లు అందుబాటులోకి రావడంతో పేద, సామాన్య తరగతి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పేదలకు మూడుపూటలా నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించే బాధ్యతను అక్షయపాత్ర ఫౌండేషన్ వంటశాలకు అప్పగించింది. ప్రస్తుతం ఏలూరు నగరంలో ఇండోర్ స్టేడియం, ఆర్ఆర్.పేట, తంగెళ్లమూడి, రామకోటి ప్రాంతాల్లో అందుబాటులోకి వచ్చిన అన్నాక్యాంటీన్లు పేద, సామాన్య ప్రజలతో కళకళలాడుతున్నాయి. పేద ప్రజల కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్లకు పూట పూటకు ప్రజాదరణ పెరుగుతూ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. అన్న క్యాంటీన్‌లో అల్పాహారం, భోజనం రుచికరంగా ఉన్నాయని, కేవలం నామమాత్రపు ధరకే వీటిని అందిస్తున్నారని పేద, సామాన్య తరగతుల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం కేవలం ఐదు రూపాయాలకే అల్పాహారంగా ఇడ్లీ, పూరి, ఉప్మా, పొంగల్ వీటిలో ఏదైన ఒకటి అందిస్తున్నారు. మధ్యాహ్నం, రాత్రి భోజనంగా వైట్ రైస్, కూర, పప్పు, సాంబారు, పెరుగు, పచ్చడితో కేవలం ఐదు రూపాయాలకే అందిస్తున్నారు. అన్నక్యాంటీన్‌లో ఉదయం 7.30 గంటల నుంచి రూ.పది గంటల వరకు అల్పాహారం, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు భోజనం, తిరిగి రాత్రి 7.30 గంటల నుంచి 9.30 గంటల వరకు రాత్రిపూట భోజనం వడ్డిస్తున్నారు. ప్రతి అన్నాక్యాంటీన్‌లో ఉదయం పూట ఐదు రూపాయాలకే అల్పాహారం సుమారు 200 మందికి అందిస్తుండగా మధ్యాహ్నం 300 మందికి, రాత్రిపూట 300 మందికి భోజనాలు కూడా ఐదు రూపాయాలకే వడ్డిస్తున్నారు.

రుచికరమైన, నాణ్యమైన భోజనం

సైదు జ్యోతి, ఆగడాలలంక

ఏలూరులో వైద్య చికిత్స కోసం వచ్చాను. అన్నా క్యాంటీన్‌లో రుచికరమైన భోజనం చేశాం. తమలాంటి పేదలకు ఇటువంటి సదుపాయం లేకపోతే బయట రూ.వంద నుంచి రూ.150 భోజనానికి ఖర్చు అయ్యేది. అన్నాక్యాంటీన్‌లో భోజనం రుచికరంగా ఉండటంతో పాటు నాణ్యతగా ఉంది. కేవలం ఐదు రూపాయాలకే భోజనం దొరకడం తమకు ఎంతో సంతోషంగా ఉంది.

భోజనం చాలా బాగుంది

రాజప్రోలు సుగుణరావు, సత్తెన్నగూడెం

అన్నాక్యాంటీన్‌లో భోజనం చాలా బాగుంది. అన్నము, సొరకాయ, క్యారెట్, సాంబారు వేశారు. పెరుగు, నిమ్మకాయ పచ్చడి అంతా రుచికరంగా ఉన్నాయి. తమలాంటి పేదలకు కేవలం ఐదు రూపాయాలకే ఉదయం అల్పాహారం, రెండు పూటలా అన్నం పెట్టి ఆదుకుంటున్న సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు.

పేదవారికి మేలు జరుగుతుంది

డొక్కు రత్నం, కోడిగూడెం

అన్నక్యాంటీన్ల వల్ల పేదవారికి మేలు జరుగుతుంది. చిరు వ్యాపారులకు, బయట పనుల నిమిత్తం వచ్చివెళ్లే పేదలకు ఇవి చాలా ఉపయోగపడుతున్నాయి. బయట టిఫిన్ చేయడానికి రూ.30 అవుతున్న సమయంలో కేవలం ఐదు రూపాయాలకే భోజనమంటే చాలా మంచి కార్యక్రమం. కూలీలకు, చిరు వ్యాపారులకు అంతోఇంతో దీనిమూలంగా డబ్బులు కూడా ఆదా అవుతున్నాయి.

తక్కువ ధరకే నాణ్యమైన భోజనం

కరప సత్యనారాయణ, వరలక్ష్మి దంపతులు, తడికలపూడి

ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న మా బంధువును పరామర్శించడానికి వచ్చాం. ఏలూరు కలెక్టరేట్ సమీపంలోని అన్నాక్యాంటీన్‌లో మధ్యాహ్నం పూట ఐదు రూపాయాలకే భోజనం అందిస్తున్నారని తెలిసి అక్కడికి వెళ్లి భోజనం చేశాం. తమలాంటి పేదవారికి ఇంత తక్కువ ధరకే నాణ్యమైన భోజనం దొరకడం అదృష్టంగా భావిస్తున్నాం.

ఎంతో రుచికరమైన అల్పాహారం

కర్రా శంకరరావు, ధర్మాజీగూడెం

ఐదు రూపాయాలకే ఎంతో రుచికరంగా ఉండే అల్పాహారం దొరకడం తమలాంటి వ్యవసాయ కూలీలకు ఎంతో ఉపయోగకరం. నేను ఏలూరుకు సొంతపనిపై ఉదయం రాగానే అల్పాహారం తిందామని చూస్తే బయట ఉన్న ధరలు ఆలోచనలో పడ్డాను. ఈ సమయంలో ఆర్ఆర్ పేటలోని వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఉన్న అన్నాక్యాంటీన్‌లో అల్పాహారం అందించడం గమనించి అక్కడికి వెళ్లి ఐదు రూపాయాలకే అల్పాహారం తీసుకుని తిన్నాను.

నేడు బడేటి బుజ్జి కాంస్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరు మాజీ ఎంఎల్ఎ బడేటి కోటా రామారావు ఐదో వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆయన కాంస్య విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించనున్నట్లు ఏలూరు ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం వారు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారధి, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు.

28 నుంచి త్రి సప్తాహ బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

అత్యంత విశిష్టత కలిగిన ఏలూరు ఆర్ఆర్.పేట శ్రీ వెంకటేశ్వరస్వామి వారి త్రి సప్తాహ బ్రహ్మోత్సవాల్లో యాత్రికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి ఆకాంక్షించారు. ఏలూరు పవర్‌పేటలోని ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో బుధవారం బ్రహ్మోత్సవాల కరపత్రాలను నగర ప్రముఖులు, అర్చకులతో కలిసి ఎంఎల్ఎ చంటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే జనవరి 18వ తేదీ వరకు శ్రీవారి త్రి సప్తాహ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారన్నారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే యాత్రికుల సౌకర్యాల కల్పనకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించానన్నారు. ప్రతిఒక్కరూ స్వామివారి ఆశీస్సులు పొందాలని ఎంఎల్ఎ ఆకాంక్షించారు.

పేరు మార్పు

రేగాని అనురాధ (కొత్తపేరు), భర్త : బుల్లి అబ్బులు, డోర్‌నెం.31-6-15, ఏలూరి వారి వీధి, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా - 534211, ఆంధ్రప్రదేశ్ నందు నివసించుచున్నాను. ఇప్పుడు నా పేరును యు.ఎం.అనురాధ గాడి (పాత పేరు) నుండి రేగాని అనురాధ (కొత్తపేరు)గా మార్చుకున్నాను. ఈ రోజు నుండి అన్ని తదుపరి లావాదేవీలు కోసం రేగాని అనురాధ (కొత్తపేరును) ఉపయోగించవలెను.

CHANGE OF NAME

I, **REGANI ANURADHA,** W/o BULLI ABBULU, D.No. 31-6-15, Eluri vari Street, Tanuku, West Godavari Dist - 534211, AP. have changed my name from **UM ANURADHA GADI** (Old Name) to **REGANI ANURADHA** (New Name).
Hence Forth Iam being called as **REGANI ANURADHA.** (new name) forall Purpose.

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం గ్రామానికి చెందిన దువ్వాడ కేశవ తండ్రి రామకృష్ణ అను నేను నా యొక్క పాస్‌పోర్టు పడిపోయింది. పాస్‌పోర్టు నెంబర్: N3782643 గల పాస్‌పోర్టు ది.15-12-2024వ తేదీన మొగల్తూరు నుండి కాళీపట్నం వెళుతుండగా నా యొక్క పాస్‌పోర్టు పడిపోయింది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

అడ్రస్ : **దువ్వాడ కేశవ,** తండ్రి : రామకృష్ణ
కాళీపట్నం, మొగల్తూరు మండలం
ప.గో.జిల్లా. సెల్ : 9032574935

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, తణుకు మండలం, వేల్పూరు గ్రామానికి చెందిన అడ్డా శ్రీనివాసరావు, S/o. అడ్డా దుర్గా వీరసత్య నారాయణ పాస్‌పోర్టు నెం.A2617779 వేల్పూరులోని మా ఇంటి దగ్గర నుండి జిరాక్స్ సెంటర్‌కు మోటారు సైకిలు పై వెళ్ళుతుండగా మార్గ మధ్యలో నా ఒరిజినల్ పాస్‌పోర్టు పడిపోయినది. చుట్టు ప్రక్కల ఎంత వెదకినను దొరకలేదు ఎవరికైన దొరికినచో ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

అడ్రస్సు : **అడ్డా శ్రీనివాసరావు,**
S/o.అడ్డా దుర్గా వీరసత్యనారాయణ,
డోర్‌నెం.7-29, వేల్పూరు, తణుకు మండలం,
ప.గో.జిల్లా. సెల్: 9704785464.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/s.Shriram Finance Ltd.** Aswaraopeta Branch Rep by its Branch Manager it is stated that **Smt.Birudugadda Venkata Laxmi, w/o Rama Krishna, 44 years, R/o. Rudrakotarajugudem village. H/o T.Narasapuram village and Mandal, Eluru District,** is creating mortgage against her property shown below as security for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 3 days from the date of publication of this notice and further objections if any shall not bind my client

SHEDULE OF THE PROPERTY

RCC Buliding bearing H.No.6-16 with a plinth area of 644 Sq. feet along with its house site of an extent of 193.6 Sq yards or 162.6 sq meters or Ac.0-04 cents in R.S.No.645 situated at T. Narasapuram village and Mandal, Eluru District, bounded by **EAST :** 4 Sq. yards width of joint Way and place of Gummalla Durgamma. **SOUTH :** House and place of Ogirala Srini, **WEST:** House and place of Thati Jagadamba **NORTH :** House and place of Bejjam Adrusta Rao.

P.GANESH BABU
ADVOCATE,
KOTHAGUDEM
Kothagudam
Dt: 25-12-2024